# అభివృద్ధి, సంక్షేమాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వెంకటేశ్
- మండలాల్లో జోరుగా సాగుతున్న ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు



రావిచేడ్‌లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

కడ్తాల్, అక్టోబర్ 31 : ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ని గెలిపిస్తాయని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం బాలాజీనగర్ గ్రామ పంచాయతీలోని రేకుల కుంట తండాకి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు జెడ్పీటీసీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ జెడ్పీటీసీ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో గిరిజన తండాలు అన్ని విధాలా అభివృద్ధి సాధించాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే బీఆర్ఎస్‌కి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికీ ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్‌కి గిరిజనులంతా రుణపడి ఉండాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలను గిరిజనులు నమ్మొద్దని జెడ్పీటీసీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ హరిచంద్‌నాయక్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, నాయకులు దేవ్ సింగ్, కిషన్, పవన్, హన్మా, అమర్‌సింగ్, శ్రీను, హాజి, జైపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల, అక్టోబర్ 31 : మండలంలోని నల్లవారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ గుప్తా సమక్షంలో చేరారు. వారికి ఉప్పల వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో తెలగమల్ల వంశీ, రుద్రాక్ష శ్రీను, కొమ్మగోని శ్రీను, యాదయ్య, జగన్, శ్రీను, శివనందు, శ్రీకాంత్, మల్లేశ్, విజయ్, ప్రశాంత్‌లు పార్టీలో చేరారు.

### జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకుందాం

కడ్తాల్, అక్టోబర్ 31 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, అసెంబ్లీ ఎన్నికల్లో జైపాల్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రావిచేడ్ గ్రామంలో ఎంపీటీసీ గోపాల్, ఉప సర్పంచ్ వెంకటేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రమేశ్‌యాదవ్ ఆధ్యర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులగుండా బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీని నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యమని చెప్పారు. జైపాల్‌యాదవ్ కృషితోనే నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలు అభివృద్ధి సాధించాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేశారన్నారు. గ్యారెంటీ, వారెంటీ లేని హామీలతో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చిమ్మ చీకట్లేనని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన మోసపూరిత హామీలను ప్రజలు నమ్మితే గోస తప్పదన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వాదించి, జైపాల్‌యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల, గ్రామాధ్యక్షులు వీరయ్య, బాల కృష్ణ, సర్పంచులు లక్ష్మీనర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యులు పవన్, మల్లేశ్, రవి, మానస, గిరి, నాయకులు రంగయ్య, సుదర్శన్‌రెడ్డి, లక్పతినాయక్, లక్ష్మీకస్ననాయక్, వ సంత, జమీర్, లింగం, భిక్షపతి, జితేందర్‌రెడ్డి, రాజు, శ్రీశైలం, యాదగిరి, బీరప్ప, రవికుమార్, చంద్రమౌళి, రాఘవులు, యాదయ్య, రమేశ్, నర్సింహ, శివలింగం, ఇర్షాద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి


ఆమనగల్లు, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ పార్టీ అంటేనే అభివృద్ధికి చిరునామా అని జెడ్పీటీసీ నేనావత్ అనురాధ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా కోనాపూర్ గ్రామంలో జెడ్పీటీసీ ఆధ్వర్యంలో, మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో, 7వ వార్డులో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల , పట్టణ అధ్యక్షులు అర్జున్‌రావు, పత్యానాయక్, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత, కార్యనిర్వాహక అధ్యక్షుడు చుక్క నిరంజన్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ, జంతుక అల్లాజీ, వస్పుల సాయిలు, కమఠం వెంకటయ్య, జహంగీర్, తోట కృష్ణ, చలిచీమల సతీష్, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మాటలను నమ్మొద్దు : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



అన్నెబోయిన్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


మాడ్గుల : కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మొద్దు అని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండలంలోని అన్నెబోయిన్‌పల్లి, సుద్దపల్లి గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను గుర్తు చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి సాగు నీరు అందిస్తామన్నారు. బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో సెంచరీ కొట్టడం ఖాయమన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ కింద తండాలలో బీటీ రోడ్ల కోసం 100 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు. ప్రతిపక్ష పార్టీలు రాజకీయ లబ్ధి కోసమే ఆరాట పడుతున్నాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, సర్పంచ్ యాదయ్య, ఎంపీటీసీ చంటి, ఉప సర్పంచ్‌లు శేఖర్‌గౌడ్, సంజీవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, ధర్మారెడ్డి, యాదిరెడ్డి, లాలయ్యగౌడ్, జంగయ్య యాదవ్, జార్జిరెడ్డి, భూపతిరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ దశరథనాయక్



కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఉప్పల వెంకటేశ్



ఆమనగలులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్‌ది నెత్తుటి రాజకీయం

- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పై దాడి హేయమైన చర్య..
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, అక్టోబర్ 31 : రాష్ట్రంలో నెత్తుటి రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. సౌమ్యుడు, మంచికి మారుపేరైన కొత్త ప్రభాకర్‌రెడ్డి పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఆరాచకం చేస్తుందని మండిపడ్డారు. గెలవలేకే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్ని భయ భ్రాంతులకు గురి చేసినా ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖా యమన్నారు. కల్వకుర్తిలో ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని చెప్పారు. సమావేశంలో నాయకులు నాగులునాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, కొండల్, రాయకంటి గిరి, గణేశ్ తదితరులు ఉన్నారు.



వెల్దండలో మాట్లాడుతున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

### సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ అందజేత

వెల్దండ, అక్టోబర్ 31 : మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన పాత్లావత్ పవన్ అనే యువకుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే చొరవడతో ప్రభుత్వం సీఎం సహాయనిధి నుంచి రూ.2.50 లక్షలు మంజూరు చేసింది. దీంతో గ్రామ బీఆర్ఎస్ నాయకులు శ్రీనూనాయక్, తారాసింగ్, లక్ష్మీపతి, లచ్చిరాం, చిరంజీవి, శ్రీను మంగళవారం నిమ్స్‌లో బాధితుడిని పరామర్శించి సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

### ప్రభాకర్‌రెడ్డిపై దాడి సిగ్గుచేటు

తలకొండపల్లి, అక్టోబర్ 31: ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం సరికాదని, ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎదుగుదలను ఓర్వలేక ఎన్నికల్లో ఎలాగైనా గెలుస్తాడని భావించి కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఆయనపై దాడి చేశారని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు రహమాన్ ఆరోపించారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఎవరినైనా రాజకీయంగా ఎదుర్కోనాలని భౌతిక దాడులు చేయడం సరికాదన్నారు. సమావేశంలో శ్రీకాంత్‌యాదవ్, యాదయ్య తదితరులున్నారు.